# చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

గిద్దలూరు, ఆగస్టు 17 (ప్రభన్యూస్)ః ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండా లని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్ అన్నారు. శనివారం గిద్ద లూరు మండలంలోని అంబవరం, వెళ్ళుపల్లి గ్రామాల్లో మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పల్ జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ మె యింటైన్ చట్టం, ప్రో నోట్లు, ఉచిత న్యాయ సహాయం, బాల కార్మికుల నిర్మూలన చట్ట ం, బాల్య వివాహ నిషేధ చట్టం, మానసిక వైకల్యం కలిగిన వారికి వైద్య సదుపా యా లు, 14 సంవత్సరములలోపు విద్యార్థులకు నిర్బంధ ఉచిత విద్య, వరకట్న నిషేధ చట్ట ం, ప్రోనోట్లు రాసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రజలకు వివరించారు. అక్కడి పాఠశాలలోని విద్యార్థులతో విద్యాభ్యాసం పై ముచ్చటించారు. కార్యక్రమంలో అం బవరం సర్పంచ్ ఎస్ కృపమ్మ, ఉప సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, పంచాయతీ కా ర్యదర్శి రామకృష్ణారావు, వీఆర్వో జి అచ్చయ్య, వెల్లుపల్లి పంచాయతీ కార్యదర్శి గం గాధర్, మహిళా పోలీస్ కే అరుణ, ప్యానల్ లాయర్ ఏం పిచ్చయ్య, లీగల్ వాలంటీర్ మధుసూదన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



న్యాయవిజ్ఞాన సదస్సుసలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్

## వీధి కుక్కలతో ఇక్కట్లు

పామూరు, ఆగస్టు 17(ప్రభ న్యూస్): మండలంలోని బొట్లగూడూరు గ్రా మం ఇర్లపాడుకు వెళ్ళే రోడ్డులో గత కొన్ని రోజులుగా వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి.ఈ కుక్కల దాడిలో ఇప్పటికే చాలామంది గాయపడ్డా రు.అయి నప్ప టికీ గ్రామ పంచాయతీవారు ఇప్పటికీ ఈ సమస్యపై ఎటువంటి నివారణ చర్యలు చేపట్టలేదు.ఈ సమస్యపై గ్రామ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ పంచాయితీ సిబ్బందికి సమస్యపై ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించడం లేదని తెలి పా రు.బొట్లగూడూరు జంక్షన్ లో ప్రతిరోజూ నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసే ందుకు వచ్చే ఎంతోమంది ప్రజలు ఈ వీధి కుక్కల దాడిలో గాయపడి ఉన్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరు తున్నారు.

## సీఐని కలిసిన బి.ఎల్ నరసింహం

కొండపి, ఆగస్టు 17(ప్రభన్యూస్)ః స్థానిక మండలంలో గోగినేనివారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మాగుంట, దామచర్ల కుటుంబాలకు అత్య ంత సన్నిహితుడు బొద్దులూరి లక్ష్మీనరసింహం (కామర్స్ లెక్చరర్) నూతనంగా విచ్చేసిన కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సోమశేఖర్ ను కలిసి పుష్పగుచ్చం, స్వీట్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం కొన్ని సమస్యలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగలకుర్తి నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యురాలి హత్యకు నిరసనగా ర్యాలీ

ఎర్రగొండపాలెం,ఆగస్టు 17(ప్రభన్యూస్): కోల్ కత్తాలో ఆర్ జి కార్ వైద్య శాలలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం,హత్యకు పాల్పడిన నేపద్యంలో శనివారం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు తమ వైద్య సేవలను బంద్ చేశారు.యర్రగొండపాలెం పట్టణంలోని నల్ల బ్యాడ్జీలతో నిర సన ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా ఏరియా వైద్యశాల సూపర్ డెంట్ డాక్టర్ దేవర యాదిద్య మాట్లాడుతూ మహిళా డాక్టర్లపై అత్యాచార ఘటనలు అరికట్టాలని డి మాండ్ చేశారు.కోల్ కత్తాలో వైద్య విద్యార్థిని అత్యాచారం చేసి హత్య చేసిన నిం ధితులను కఠినంగా శిక్షించాలని తెలిపారు.ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.వైద్యులపై ఇటువంటి దాడులు అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కోరాను.అనంతరం ఎన్టీఆర్ కూడలిలో మాన వహారం చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా వైద్యశాల ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నాగభూషణం,డాక్టర్ రవిచంద్రారెడ్డి,డాక్టర్ రాంజీనాయక్,డాక్టర్ చైతన్యసుధ, డాక్టర్ శివానందరావు,డాక్టర్ వెంకయ్య,డాక్టర్ సూర్య ప్రకాష్,డాక్టర్ కృష్ణారెడ్డి, డా క్టర్ అనిల్,డాక్టర్ వినయ్,డాక్టర్ శ్యామల, డాక్టర్ పద్మావతి,డాక్టర్ విజయకు మారి తో పాటు నర్సులు,పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన కాంప్లెక్స్ సమావేశాలు

పుల్లల చెరువు,ఆగస్టు17 (ప్రభన్యూస్): మండలంలోని పిడికిటివానిపల్లి కా ంప్లెక్స్ నందు గణితం సబ్జెక్ట్ పై కాంప్లెక్స్ సమావేశం,ప్రైమరీ తరగతుల కాంప్లెక్స్, ముటుకుల కాంప్లెక్స్ నందు ప్రైమరీ కాంప్లెక్స్ సమావేశాలు శనివారం జరిగాయని ఎంఈవో శామ్యూల్ జాన్ తెలిపారు.గణితం సబ్జెక్ట్ పై భోదించే కాంప్లెక్స్ నందు పు ల్లల చెరువు,ఎర్రగొండపాలెం,త్రిపురాంతకం ఉన్నతపాఠశాలలో బోధించే ఉపా ధ్యాయులు,ప్రైమరీ కాంప్లెక్స్ నందు మండలంలోని యాభై శాతం ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన డీఎస్పీ శ్రీనివాసరావు

ఒంగోలు క్రైం, ఆగస్టు 17(ప్రభన్యూస్): సాధారణ బదిలీల్లో భాగంగా ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీగా బదిలీపై ఒంగోలు వచ్చిన రాయపాటి శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్ పీ ఏ ఆర్ దామోదర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు డిఎస్పీగా బాధ్యతలు రాయపాటి శ్రీనివాసరావుకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. 1991 లో సబ్ ఇన్స్పెక్టర్గా పోలీస్ శాఖలో ప్రవేశించిన రాయపాటి శ్రీనివాసరావు పదోన్నతులు పొందుతూ డిపార్ట్మెంట్లో పలుచోట్ల పలు విభాగాల్లో పని చేశారు. శ్రీకాకుళం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ లో డిఎస్పీగా పనిచేస్తున్న ఆయన బదిలీపై ఒంగోలు డిఎస్పీగా స్థాన చలనం కాబడ్డారు.

## రెండు పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా

పుల్లల చెరువు,ఆగస్టు 17 (ప్రభన్యూస్): గతంలో ఆరుపాఠశాలల విద్యాకమిటీ ఎన్నికలు ఆగిపోగా ,ఆరుపాఠశాలల్లో నాలుగు పాఠశాలకు ఎన్నికలు జరగగా,రెండు పాఠశాలల ఎన్నికలు ఆగిపోయాయని ఎంఈవో శామ్యూల్ జాన్ తెలిపారు.ఎంపీయూపీఎస్ యాండ్రాపల్లి,ఎంపీపీఎస్ మర్రివేముల మెయిన్,ఎంపీపీఎస్ మరివేముల ఎస్సీ,ఎంపీపీఎస్ కుందంపల్లి లో విద్యాకమిటీ ఎన్నికలు జరిగాయని,ఎంపీపీఎస్ వెంకటరెడ్డి పల్లె,ఎంపీపీఎస్ సింగుపల్లి పాఠశాలలో ఎన్నికలు ఆగిపోయాయని ఆయన తెలిపారు.

## గొడవలు పడకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండి

ముండ్లమూరు, ఆగస్టు 17 (ప్రభన్యూస్)ః గ్రామాలలో గొడవలు పడకుండా ఐక్యంగా ఉండి తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని దర్శి డి. ఎస్. పి లక్ష్మీ నారా యణ గ్రామస్తులకు సూచించారు. మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పరిధి లోని పలుకురాళ్ల తండా గ్రామాన్ని డి. ఎస్. పి శనివారం సందర్శించారు. ఈ సంద ర్భంగా డి. ఎస్. పి మాట్లాడుతూ గొడవలకు పాల్పడితే అట్టి వారి పై కేసులు నమో దు అవుతాయని వారి తో పాటు తమ బిడ్డలు జీవితం కూడా నాశనం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట ముండ్లమూరు ఎస్. ఐ వి. నాగ మల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాటుసారా తయారీకి సహకరిస్తున్న అటవీశాఖ ఉద్యోగులు..?

- అటవీ శాఖ ఉద్యోగి అరెస్టుతో మరికొందరిలో గుబులు
- పూర్తిస్థాయిలో విచారణ జరపాలని పలువురి డిమాండ్

గిద్దలూరు, ఆగస్టు17 (ప్రభ న్యూస్): నాటు సారా తయారీ అక్రమ రవాణాకు సహకరిస్తున్న అటవీ శాఖ ఉ ద్యోగి ఒకరిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు ప రచడం కలకలం రేపింది. గిద్దలూరు ప్రాజెక్టు టైగర్ పరి ధిలో అటవీ శాఖ ఉద్యోగులు కొందరు అటవీ సంప ద ను కాపాడవలసిన బాధ్యతను విస్మరించి అడ్డదారులు తొక్కుతూ అటవీ సంపదను పక్కదారి పట్టిస్తూ డబ్బుల కోసం అటవీ ప్రాంతంలో నాటు సారా తయారీ అక్రమ రవాణాకు సహకరించడం పై పలు విమర్శలు వెల్లువె త్తుతున్నాయి. గిద్దలూరు ప్రాజెక్టు టైగర్ పరిధిలోని గు ండ్ల కమ్మ రేంజి పరిధిలోని రాచర్ల సెక్షన్ కు చెందిన ఎ ఫ్ఎస్ఓ షేక్. జమాల్ వలి నాటు సారా తయారీ అక్రమ రవాణా కేసులో అరెస్టు కావడం చర్చనీయాంశమైంది. అయితే నాటు సారా తయారీ అక్రమ రవాణాలో మరి కొందరు అటవీ శాఖ ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు పలు వు రు చర్చించు కుంటున్నారు. గిద్దలూరు మండలంలోని దిగువ మెట్టకు చెందిన హరికృష్ణ అనే యువకుడు ఆరు లీటర్ల నాటు సారాను అక్రమ రవాణా చేస్తూ ఈనెల 16 వ తేదీ స్థానిక పోలీసులకు పట్టుబడ్డాడు. అతనిని విచా రించగా అటవీ శాఖ ఉద్యోగి షేక్ జమాల్ వలి సహకార ంతోనే నాటు సారా అక్రమ రవాణా చేస్తున్నట్లు నింది తు డు హరికృష్ణ పోలీసుల విచారణలో తెలిపాడు. దీంతో హరికృష్ణతో పాటు అటవీ శాఖ ఉద్యోగి జమాల్ వలిని గి ద్దలూరు అర్బన్ సిఐ కే సురేష్ అరెస్టు చేసి కోర్టులో హా జరు పరిచారు. దీంతో మరికొందరు అటవీశాఖ ఉద్యో గుల్లో అలజడి రేగింది. అటవీ ప్రాంతంలో నాటు సారా తయారీ కి మరికొందరు అటవీ శాఖ ఉద్యోగులు సహ కరిస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. గత కొంతకాలంగా గుట్టుగా సాగిన నాటు సారా వ్యవ హార ంలో అటవీశాఖ ఉద్యోగి ఒకరు అరెస్టు కావడంతో తమ పేర్లు ఎక్కడ బయటికి వస్తాయోనని అటవీ ఉద్యోగులు కొందరు భయాందోళనతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లు తెలిసింది. 2024 మే లో జరిగిన సాధారణ ఎన్నికల ను ండి గిద్దలూరు నియోజకవర్గంలోని పలు అటవీ ప్రాం తాల్లో నాటు సార తయారీ విక్రయాలు జోరుగా సాగు తున్నాయి సంబంధిత అధికారులు నాటు సారా తయా రీ విక్రయాలు అక్రమ రవాణాపై దృష్టి సారించకపోవ డ ంతో నాటు సారా తయారీదారులతోపాటు కొందరు ఉ ద్యోగుల్లో కూడా అక్రమ డబ్బు సంపాదనకు మార్గాన్ని పెంచుకున్నట్లు చర్చ జరుగుతుంది. సంబంధిత అధి కారులు పూర్తిస్థాయిలో నాటు సారా తయారీ, అక్రమ ర వాణాపై విచారణ జరిపిస్తే మరికొందరు అటవీ శాఖ ఉ ద్యోగుల బాగోతం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. డబ్బుకు ఆశపడి అ డ్డదారులు తొక్కుతూ అటవీ ఉద్యోగ బాధ్యతలను విస్మ రించి నాటు సారా అక్రమ రవాణా కేసులో పోలీసులకు చిక్కి చివరకు కటకటాలు పాలు కావడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు కొందరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ఉద్యోగుల పరువును దిగజార్చడం పట్ల పలువురు ఉద్యోగులతో పాటు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రైతుకు 40 వేల ఆర్థిక సాయం

పుల్లల చెరువు,ఆగస్టు 17 (ప్రభన్యూస్): మండలంలోని పీ ఆర్సీతండా కు చెందిన రైతు రామావత్.హనుమంతరావు నాయక్ కు 40వేల రూపాయల చెక్కును ఎర్రగొండపాలెం నియోజకవర్గ కూ టమి ఇంచార్జ్ గూడూరి.ఎరిక్షన్ బాబు శనివారం అందజేశారు.పీఆర్సీ తండాకు చెందిన రామావత్.హనుమంతరావు నాయక్ కు చెందిన గె దె ఈ నె ల 10 వ తేదీన మృతి చెందింది. గేదె మృతి చెందడంతో కూ టమి ప్రభుత్వం 40 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మం జూ రుచేసింది. ఇంచార్జి ఎరిక్షన్ బాబు,విద్యుత్ డీఈ నాగేశ్వరరావు,ఎయి కిషోర్ 40వేల చెక్కును హనుమంతరావు నాయక్ కు అంద జేశా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యుత్ శాఖామంత్రి గొట్టి పా టి.రవి కుమార్, ఇంచార్జి ఎరిక్షన్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు.



రైతుకు చెక్కును అందజేస్తున్న టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

## ప్రశాంతంగా ముగిసిన విద్యా కమిటీ ఎన్నికలు

పెద్ద దోర్నాల,ఆగస్టు 17 (ప్రభ న్యూస్): మండల పరిధిలో ఇటీవల జరిగిన వి ద్యా కమిటీ ఎన్నికలలో మండల పరిధిలో నాలుగు పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా పడడం జరిగింది.అందులో భాగంగా తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు శనివారం ప్రభుత్వం నిర్ణయించడంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలను నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో జరిగిన ఎన్నికలలో ఉదయం నుండి మధ్యాహ్నం వ రకు ఉత్కంఠ గా సాగిన ఈ ఎ న్నికలలో వైసీపీ బలపరిచిన సిం గా నాగభూషణం గెలుపొం దడ ం జరిగింది. పరిశీలకులుగా రా మచంద్ర కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పా ధ్యాయుడు మహంతు నాయక్ మరియు పాఠశాల స్పెషల్ ఆఫీ సర్ ఎల్ అనూష ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరుగు టకు స్థానిక పోలీసు వారు పగ డ్బందీ చర్యలు చేపట్టడం జరిగి ంది.అదేవిధంగా మండలంలోని చిన్న దోర్నాల,చిలక చర్ల చెంచుకుంట గ్రామాలలో ఎన్నికలు నిర్వహించగా చిలక చర్ల గ్రామంలో నాలుగు తరగతులకు కోరం ఏర్పడగా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ఒక తరగతికి కోరం లేనందున ఎన్నికలు వాయి దా వేయడం జరిగిందని విద్యాశాఖ అధికారి ఎం మస్తాన్ నాయక్ తెలిపారు.ఈ ఎన్ని కలలో వివిధ గ్రామాల నుండి విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొ నడం జరిగింది ప్రత్యేకంగా భద్రతా చర్యలు స్థానిక ఎస్సై అంకమ్మరావు ఆధ్వర్యంలో శాంతిభద్రతల సమస్య లేకుండా ఎన్నికలు నిర్వహించారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 28.08.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942511095 | నీలం | కేరాఫ్ ఆనందరెడ్డి | 3-45 పాపినేనిపల్లి, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ - 523335 | 13/04/2024 | 216073.77 |
| జూబ్లీహిల్స్ | 103942511187 | లక్కంరాజు ఆర్.రాజు | | 3-84, భీమవరం, ఉలవపాడు మండలం, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ - 523292 | 19/04/2024 | 187583.61 |

**వేలం తేది : 28.08.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్